# యాదగిరిగుట్టలో భక్తుల కోలాహలం



యాదగిరిగుట్టలో గజవాహన సేవపై ఊరేగుతున్న స్వామి, అమ్మవారు

యాదగిరిగుట్ట, అక్టోబర్ 24 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రం మంగళవారం భక్తజన సంద్రంగా మారింది. దసరాకు స్వగ్రామాలకు వెళ్లి తిరుగు ప్రయాణంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. కొండకింద నిర్మించిన లక్ష్మీ పుష్కరిణిలో పుణ్య స్నానమాచరించి పులకరించిపోయారు. కొండకింద కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవమూర్తులకు సువర్ణపుష్పార్చన నిర్వహించారు. లక్ష్మీనారసింహుడికి నిత్యోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వామివారికి నిజాభిషేకం, తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టారు. ఉదయం సుదర్శన నారసింహ హోమం ఘనంగా జరిపారు. సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ హోమం జరిపారు. అనంతరం వెలుపలి ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం వెండి మొక్కు జోడు సేవలు, దర్బార్ సేవలో భక్తులు పాల్గొని తరించారు. పాతగుట్ట ఆలయంలో ఆర్జిత పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. కొండకింద వ్రత మండపంలో సత్యానారాయణ స్వామి వ్రత పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. ప్రధానాలయం, క్యూ కాంప్లెక్స్, శివాలయం చెంతన గల క్షేత్రపాలకుడైన ఆంజనేయస్వామివారికి ఆకుపూజ ఘనంగా నిర్వహించారు. హనుమంతుడిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. కొండపైన వేంచేసి ఉన్న పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వరుడికి అర్చకులు, పురోహితులు అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని సుమారు 20 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ.25,73,422 ఆదాయం సమకూరిందని ఈఓ గీత, అనువంశికధర్మకర్త నరసింహమూర్తి తెలిపారు.



లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

### గుట్టలో దసరా వేడుకలు

స్వామివారి ప్రధానాలయంతోపాటు పాతగుట్ట ఆలయంలో విజయదశమి సందర్భంగా మంగళవారం దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. శమీ పూజలు చేసి జమ్మి చెట్టుకు పూజలు చేపట్టారు. అనంతరం గజవాహన సేవ, ఆయుధపూజ నిర్వహించారు. పర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరుడి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం వైభవంగా ముగిశాయి. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఈఓ గీత, డీఈఓ దోర్బాల భాస్కర్‌శర్మ, ప్రధానార్చకుడు నల్లన్‌థీఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు పాల్గొన్నారు.



కట్టంగూర్ : యువతకు గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

# కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం తప్పదు

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరికలు

కట్టంగూర్, అక్టోబర్ 24 : ప్రజల చేతిలో కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం తప్పదని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కట్టంగూర్‌కు చెందిన 50మంది యువకులు మంగళవారం కట్టంగూర్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, వాటితో ప్రజలు, రైతులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల కోసం పని చేస్తున్న బీఆర్‌ఎస్‌ను ఆదరించి కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తరాల బలరాములు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చౌగోని జనార్దన్, నాయకులు బాలనర్సయ్య, గణేశ్, సైదిరెడ్డి పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : పేదల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ఏపీ లింగోటం గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వంగాల శంకర్‌గౌడ్, ఉగ్గెపల్లి శ్రీను, లోకేశ్ ఉన్నారు.

చిట్యాల : మండలంలోని వేంబావి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పంగరెక్క జగదీశ్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మంగళవారం నార్కట్‌పల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో జగదీశ్‌తోపాటు కాంగ్రెస్ నాయకుడు ఉయ్యాల సత్తయ్య బీఆర్‌ఎస్‌లో చేరగా వారిని ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నక్క జానయ్య, పంగరెక్క ప్రసాద్, ఆదె నర్సింహ, గుండు వెంకన్న పాల్గొన్నారు. అలాగే వెల్మినేడులో వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. చేరిన వారిలో టేకుల మల్లారెడ్డి, టేకుల రాజిరెడ్డి, ఏనుగుల అనిల్‌రెడ్డి, పైళ్ల రఘువీరారెడ్డి, సామకూరి శంకరయ్య, గోలి యాదయ్య, ఏనుగు తేజవర్ధన్‌రెడ్డి ఉన్నారు. శ్రీశైలం, మశ్చేందర్, సుధాకర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని పల్లివాడకు చెందిన 50 మంది యువకులు నార్కట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో ఎబీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో జనపాల ఉపేందర్, దండిగ మహేశ్, ఇప్పలపల్లి నవీన్, దండిగ రాజు, కల్యాణ్, పవన్, జిట్టంగి వేణు, కళ్లెం నవీన్, దండిగ ఉపేందర్, కళ్లెం జై ఉన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆవనగంటి నర్సింహ, గడ్డం యాదగిరి, కర్రె శ్రీనివాస్, ఉపేందర్, దండిగ నాగరాజు, మారయ్య పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే యువతకు ఉపాధి

- దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్
- బీఆర్‌ఎస్‌లో పెద్దఎత్తున చేరిన యువకులు



యువతకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ, అక్టోబర్ 24 : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులు పెద్దఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని బస్టాండ్ నుంచి ఎమ్మెల్యే నివాసం వరకు యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భారీ సంఖ్యలో యువత ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ చేపట్టే సంక్షేమ పథకాలు, ఉద్యోగ కల్పనకు ఆకర్షితులై యువత బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, పొట్ట మధు పాల్గొన్నారు.



బీజేపీ నాయకుడు వెంకటేశ్‌కు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

# అభివృద్ధికి మద్దతుగా బీఆర్‌ఎస్‌లో చేరికలు

- మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
- బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరిక

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 24 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధికి మద్దతుగానే వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు రాసాల వెంకటేశ్, సర్వేల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు 10 మంది పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు లారీ భిక్షం, వీరమళ్ల జంగయ్య, నాయకులు సత్తిరెడ్డి, మన్నె ఇంద్రసేనారెడ్డి, జక్కిడి యాదిరెడ్డి, బొడ్డుపల్లి గాలయ్య, ఎడ్ల సత్తయ్య, వెంకటేశం, బీఆర్‌ఎస్‌వీ మునుగోడు అధ్యక్షుడు నలపరాజు రమేశ్ పాల్గొన్నారు.

# విపక్షాల మోసకారి మాటలను నమ్మొద్దు

- హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరిక

చింతలపాలెం, అక్టోబర్ 24 : ఎన్నికల నేపథ్యంలో విపక్షాల మోసకారి మాటలను నమ్మొద్దని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన టీడీపీ మాజీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ సైదాతోపాటు 50 కుటుంబాల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నాయకుడిని, కార్యకర్తను బీఆర్‌ఎస్ కంటికి రెప్పలా చూసుకుంటుందన్నారు. అంతా కలిసికట్టుగా పనిచేసి బీఆర్‌ఎస్‌కు భారీ మెజార్టీ వచ్చేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చంద్రకళ, ఎంపీటీసీ సైదిరెడ్డి, నాయకులు బాలిరెడ్డి, నన్నె బుజ్జి, ఆలె సైదా, ఇస్మాయల్, సత్యం, నాగులు, మస్తాన్, బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.